
ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కాలనీవాసులు

కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీ ఈటల

వనస్థలిపురం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ చైతన్యనగర్, సాగర్ కాంప్లెక్స్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేసి కాలనీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిధులు మంజూరు చేసి కాలనీలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో చైతన్యనగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జిట్టా సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షుడు తిప్పర్తి జలంధర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి: నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతకు కాలనీవాసులు కృషి చేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్ కమలానగర్‌లో పారిశుధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చెత్త సేకరణ రిక్షాలు పనిచేయాలన్నారు. ప్రతి రోజు చెత్తను సేకరించి పరిసరాల పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు కృషి చేయాలన్నారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

చంపాపేట, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ సహారా రోడ్డులోని ఎంఈరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 7న మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య కోరారు. హస్తినాపురం డివిజన్ నందనవనంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారోత్సవాల కరపత్రాన్ని ఎల్లయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిందని అన్నారు. ఈ వారోత్సవాల సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ సభ్యులు మంతాని యాదయ్య, రామస్వామి, రాధా, పురుషోత్తంచారి, దుర్గారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ

సీలింగ్ పట్టా రైతుల రిలే నిరహార దీక్షలు

- **మద్దతు తెలిపిన మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ**

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని అనాజ్‌పూర్‌లో సీలింగ్ పట్టా రైతులు చేస్తున్న రిలే నిరహార దీక్షను మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నర్సింహ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దీక్షకు తన మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం సీలింగ్ రైతులు గత నాలుగు రోజులుగా దీక్షలు చేస్తున్న నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోగా తమది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. న్యాయమైనా సీలింగ్ రైతుల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు రైతులకు మత్స్యకార్మిక సంఘం మద్దతుగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం నాయకులు జోర్క నాగేష్, రాములు, గుండె శివకుమార్, ముత్యాలు, బాలరాజు, జంగయ్య, రైతులు భిక్షపతి, రవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు

విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

కొత్తపేట, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కొత్తపేట మోహన్‌నగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు తెలిపారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, ఉపాధ్యాయులను బీజేపీ రాష్ట్ర నాయకులు బోల్లం యశ్పాల్‌గౌడ్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. సునీత, జీ.అరుణజ్యోతి, పీ.సంధ్య, బీ.అంజనీదేవి, టీ.శైలజ, విశ్రాంత ఉపాధ్యాయురాలు, బీ.శోభారాణి పాల్గొన్నారు.

విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా..



అబ్దుల్లాపూర్‌మెట్ : హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీలోని శాంతినికేతన్ టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

కార్లను, బైకులను ఢీకొట్టిన టాటా ఏస్

కొత్తపేట, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ పీఎస్ పరిధి చింతలకుంట సమీపంలో వేగంగా వస్తున్న టాటా ఏస్ వాహనం కార్లను, బైకులను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. వ్యక్తులకు పెద్దగా గాయాలు కాలేదు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ బండ్లగూడ, ఫత్తుల్లగూడలో ఉండే వై.మణిదుర్గ వెంకట తనూజ్(22) ప్రైవేటు ఉద్యోగి. గురువారం రాత్రి ఆయన తన కారులో ఎల్బీనగర్ నుంచి వనస్థలిపురం వెళ్తున్నారు. చింతలకుంట విజయవాడ బస్టాండు వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వస్తున్న టాటా ఏస్ వాహనం ముందు వెళ్తున్న తన కారు సహా ఇతర కార్లను, బైకులను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో గుర్తుతెలియని బైక్ రైడర్‌కు గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మణిదుర్గ వెంకట తనూజ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


వనస్థలిపురంలో వినాయకుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్


చంద్రపురికాలనీలోని యువేరా హైట్స్ కమ్యూనిటీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న రాజేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, కేఎంరెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సీతారాములు, పరమేశ్వర్, జయరెడ్డి, నాగశంకర్, సునీల్ తదితరులు



వనస్థలిపురం డివిజన్ క్రాంతిహిల్స్‌కాలనీలో గణనాథుడి పూజల్లో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రాంరెడ్డి, కె.సత్తిరెడ్డి తదితరులు


చంపాపేట గ్రెస్‌కాలనీ గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి


మన్సూరాబాద్ ప్రసిద్ధ్ ఆస్పత్రిలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, జక్కిడి రఘువీర్‌రెడ్డిలను సన్మానిస్తున్న జూకూరి చైతన్యరాజు, జెగ్గాడి ప్రదీప్

వినాయకుడికి ఘనంగా పూజలు


కర్మన్‌ఘాట్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న కె.శివవరుణ్, శివప్రసాద్, అభిరామ్


పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డిపాలెం ఆర్‌కేపురం కాలనీలో హోమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిద్దంకి కృష్ణారెడ్డి దంపతులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు


హనుమాన్‌నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూని రూ.2.50 లక్షలకు కైవసం చేసుకున్న ఎల్బీనగర్‌కు చెందిన అవిశా కన్‌స్ట్రక్షన్ అధినేతలు అఖిల్‌రెడ్డి, యశ్వంత్‌గౌడ్


ప్రశాంత్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ వినాయకుడి లడ్డూను రూ.5,01,116 లకు బీరం శంకర్‌రెడ్డి శ్రీలత దంపతులు కైవసం చేసుకున్నారు.


మన్సూరాబాద్ చంద్రపురికాలనీ గణనాథుడి లడ్డూని రూ.1,16,116లకు దక్కించుకున్న బీమిడి రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాలనీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, సభ్యులు

హయత్‌నగర్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి) : ఇంజాపూర్‌లోని మైత్రి మెడోస్, నీలాద్రికాలనీ, ఆపిల్‌కాలనీ, తిరుమలనగర్, వనస్థలిపురం, హనుమాన్ ఆలయాల వద్ద ప్రతిష్ఠించిన వినాయక మండపాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వనస్థలిపురంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డి వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, బొక్క వంశీధర్‌రెడ్డి, వివిధ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మన్సూరాబాద్ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొల్పిన గణనాథులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, యువజన నాయ కులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

జోరుగా లడ్డూ వేలం

వనస్థలిపురం : వినాయక లడ్డూల వేలం పాటలు జోరుగా సాగుతున్నాయి. చైతన్యపురి హనుమాన్‌నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూని రూ.2.50 లక్షలకు ఎల్బీనగర్‌కు చెందిన అవిశా కన్‌స్ట్రక్షన్ అధినేతలు అఖిల్‌రెడ్డి, యశ్వంత్‌గౌడ్‌లు, పట్టువస్త్రాలను రూ.38వేలకు కర్నూలుకు చెందిన మోహన్‌లు దక్కించుకున్నారు. అసోసియేసన్ అధ్యక్షులు, రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి వారికి లడ్డూ, పట్టు వస్త్రాలు అందజేసి సత్కరించారు. వనస్థలిపురం డివిజన్‌లోని ప్రశాంత్‌నగర్ గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వినాయకుడి లడ్డూను ఇదే కాలనీకి చెందిన ప్రముఖ బిల్డర్ బీరం శంకర్‌రెడ్డి శ్రీలతా దంపతులు రూ.5,01,116లకు దక్కించుకున్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సీబీఐ కాలనీకి చెందిన ప్రముఖ రియల్టర్, బీఆర్‌ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముప్ప సతీష్ చౌదరిసుధారాణి దంపతులు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.2,60,000లకు దక్కించుకున్నారు.


ఐకానిక్ రియాలిటీ ప్రాపర్టీస్ గణనాథుడి లడ్డూని రూ.5.25లక్షలకు దక్కించుకున్న శమకూర మధుముదిరాజ్‌తో సంస్థ డైరెక్టర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఎండీ సుధీర్‌కుమార్

లడ్డూ వేలంలో వెల్లివిరిసిన మతసామరస్యం

ఎల్బీనగర్ : వినాయక నవరాత్రి ఉత్సవాలే కాకుండా లడ్డూ వేలం పాటల్లో కూడా ముస్లింలు ఉత్సాహంగా పాల్గొంటు మత సామరస్యాన్ని చాటుతున్నారు. సరూర్‌నగర్‌లోని కొత్తపేట ఆటో యూనియన్ స్టాండ్ వద్ద నెలకొల్పిన వినాయకుని లడ్డూను వేలం పాటలో సీనియర్ మైనారిటీ నాయకుడు మహమ్మద్ సలీమ్ రూ. 26వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా గంగా జమున తహజీబ్‌లా అందరం కలసిమెలసి ఉండాలని ఆ వినాయకుని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు జగదీష్, రమేష్‌రెడ్డి, ప్రసాద్, మహమ్మద్ షఫీ, మహేందర్‌గౌడ్, రమేష్, సాయి, దేవేందర్, అజ్జు, యాదవ్, శ్రీనుగౌడ్, టింకు గౌడ్, నరేష్, మహమ్మద్ ఫిరోజ్, పాండు పాల్గొన్నారు.


కొత్తపేట ఆటో యూనియన్ స్టాండ్ వద్ద వినాయకుడి లడ్డూను వేలంలో కైవసం చేసుకున్న మైనారిటీ సీనియర్ నాయకుడు మహమ్మద్ సలీమ్


గణపతి లడ్డూను దక్కించుకున్న ముస్లిం యువకుడు

రెడ్డికాలనీలో..

సైదాబాద్ : చంపాపేట రెడ్డికాలనీలో బాలగణేశ్ ఉత్సవ కమిటీ వినాయకుడి లడ్డూను వేలం పాటలో రూ.19.116కు సైదాబాద్‌కు చెందిన ముస్లిం యువకుడు మహమ్మద్ పాషా దక్కించుకున్నారు. అనంతరం పాషా మాట్లాడుతూ గణపతి లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకు అతీతంగా స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని అన్నారు. పాషా చికెన్ దుకాణంలో విధులు నిర్వహిస్తారు.

నిమజ్జనానికి తరలిన గణనాథుడు

చంపాపేట, సెప్టెంబర్ 5(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో నవరాత్రులుగా పూజలందుకున్న విజయ వినాయక స్వామిని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వేద పండితులు, అర్చకులు, దాతలు, భక్తుల కోలాహలం మధ్య ఆలయంలో నుంచి గణపతిని భజనలు చేసుకుంటూ తుర్కయంజాల్‌లోని చెరువులో నిమజ్జనం చేశారు. స్వామి వారి లడ్డూలకు నిర్వహించిన వేలం పాటలో రూ.4.56లక్షల ఆదాయం దేవాదాయ శాఖకు వచ్చింది. గణపతి నవరాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన విజయ వినాయక స్వామి లడ్డూకు నిర్వహించిన వేలం పాటలో ఆలయ ధర్మకర్త ఎనుముల రవీందర్‌రెడ్డి, హేమలత దంపతులు కుమారుడు అవినాష్‌రెడ్డి రూ.2.80లక్షలకు, మూల విరాట్ వరసిద్ధి వినాయక స్వామి లడ్డూను రూ1.76లక్షలకు హస్తినాపురం డివిజన్ ఉర్మిలానగర్ కాలనీకి చెందిన భక్తుడు బూడిద ప్రభాకర్‌రెడ్డి, సరిత దంపతులు సొంతం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి, ఈవో ఎన్. లావణ్య, ధర్మకర్తలు లడ్డూ గ్రహీతలను ఘనంగా సన్మానించి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, వేద పండితులు, అర్చకులు, దాతలు పాల్గొన్నారు.


కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయం నుంచి నిమజ్జనానికి తరలివెళ్తున్న గణేశుడు


మలక్‌పేట బి బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పాండ్‌ను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్-6 డీసీ ఎంకేఐఅలీ, ఏఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ రుద్ర

మలక్‌పేటలో చిన్న విగ్రహాల నిమజ్జనానికి పాండ్ల ఏర్పాటు

చాదర్‌ఘాట్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): గణేశ్ నిమజ్జనానికి చిన్న విగ్రహాల కోసం జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కిల్-6 పరిధిలో రెండు పాండ్లను ఏర్పాటు చేశారు. మూడు అడుగుల లోపు గణేశ్ విగ్రహాల నిమజ్జనం కోసం మూసారాంబాగ్ డివిజన్ వార్డు కార్యాలయంలో తాత్కాలికంగా పాండ్‌ను ఏర్పాటు చేయగా, అక్బర్‌బాగ్ డివిజన్‌లోని బి బ్లాక్ క్వార్టర్స్ ఆవరణలో మరో పాండ్‌ను ఏర్పాటు చేశారు. మొదట్లో సైదాబాద్ డివిజన్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ స్థానికంగా అభ్యంతరాలు రావడంతో ఇక్కడ ఏర్పాటు చేయాలను కున్న పాండ్‌ను బి బ్లాక్ క్వార్టర్స్ ఆవరణలోకి మార్చినట్లు మలక్‌పేట సర్కిల్-6 డీసీ ఎంకేఐ అలీ, ఏఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ రుద్ర తెలిపారు. ఈమేరకు వీటి ఏర్పాట్లను వారు పరిశీలించారు. దీంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పాండ్ల వద్ద కొంత సందడి ఏర్పడింది.

గణనాథుడికి 108రకాల ప్రసాదాలతో నైవేద్యం


డీఆర్‌డీఎల్ కాలనీలో గణనాథుడికి 108 రకాల ప్రసాదాలతో పూజలు చేస్తున్న మహిళ భక్తులు

చంపాపేట, సెప్టెంబర్ 5(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని డీఆర్‌డీఎల్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రులను పురస్కరించుకొని గణపతికి 108రకాల ప్రసాదాలతో మహిళ భక్తులు నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయికుమార్, సహాయ కార్యదర్శి రమేష్‌గౌడ్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : గడ్డిఅన్నారం శారదానగర్‌లో జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలుచేసి 56రకాల పండ్లు, ఫలహారాలు, మిఠాయిలను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు నవనీత్, రతన్‌రథ్, బంటీ, హర్ష, కిరణ్, భరనీ, పవన్, అన్వేష్, నిషాంత్ పాల్గొన్నారు.


56 రకాలతో నైవేద్యం పెట్టిన భక్తులు


మన్సూరాబాద్‌లోని వివేకానందుడి విగ్రహం వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి


నాగోల్ చౌరస్తాలో కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



సరస్వతినగర్‌కాలనీలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, బీజేపీ నాయకులు

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

మన్సూరాబాద్, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): జీఎస్టీని మరింతగా తగ్గిస్తూ ప్రధాని నరేంద్రమోదీ పాలనలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు ఉపశమనం లభించనుందని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డిలు పేర్కొన్నారు. బీజేపీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం సహారా గేట్-1 వద్ద గల వివేకానందుడి విగ్ర హం వద్ద మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారి భాస్కర్, నూతి శ్రీనివాసరావు, నరేష్ యాదవ్, శ్యా మల, కవితారెడ్డి, మొరిశెట్టి సంతోష్‌కుమార్, నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్‌గౌడ్, మల్లు మంగారెడ్డి, పద్మారెడ్డి, ఎడ్ల అమరేశ్వర్‌ముదిరాజ్, గంగదాసు కృష్ణారెడ్డి, కడారి యాదగిరి యాదవ్, కాలంశెట్టి లయ, సీమ సోమనాథ్, సాయిరామ్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగోల్ చౌరస్తా వద్ద..

జీఎస్టీ తగ్గింపును హర్షిస్తూ శుక్రవారం నాగోల్ చౌరస్తా వద్ద బీజేపీ డివిజన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో చింతల సురేంద్రనాథ్‌యాదవ్, పంగ శ్రీకాంత్, కాలంశెట్టి లయ, నూకల పద్మారెడ్డి, కె.పద్మారెడ్డి పాల్గొన్నారు.


తుర్కయంజాల్ చౌరస్తాలో ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

చంపాపేట : బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సరస్వతినగర్‌కాలనీలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రధాని జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల్లో మోదీ పాలనపై విశ్వాసం పెరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయంతో పేద, బీద ప్రజలకు ఎంతో ఊరట లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్, నరేష్‌యాదవ్, నూతి శ్రీనివాస్, విజయశ్రీ, బొమ్మిడి కిరణ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, గౌని వెంకటేష్‌గౌడ్, అరుణాసింగ్ పాల్గొన్నారు.

కొత్తపేట : దేశంలో అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాల్లో మంచి మార్పు తీసుకురావాలనే మోదీ ప్రభుత్వం జీఎస్టీలో వినూత్న సంస్కరణలు చేపట్టడం అభినందనీయమని బీజేపీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అభిప్రాయపడ్డారు. జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మోహన్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి వారు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హయత్‌నగర్ : దీపావళి కానుకగా ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు జీఎస్టీ ధరలు తగ్గిస్తూ సులభతరం చేసినందుకు హర్షిస్తూ శుక్రవారం తుర్కయంజాల్ చౌరస్తాలో ప్రధాని, ఆర్థికమంత్రి ఫ్లెక్సీకి బీజేపీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహారెడ్డి మాట్లాడుతూ నూతన సంస్కరణల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఉపాధ్యక్షుడు కొత్త రాంరెడ్డి, సీనియర్ నాయకులు బచ్చిగళ్ల రమేష్, నర్సింహగౌడ్, శ్రావన్‌గౌడ్, మైలారం బాబు, కొలన్ రవీందర్‌రెడ్డి, సురేష్, దాసు, విశాల్ కోశిక నర్సింహ, సురేష్‌సాగర్, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.


మోహన్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

హయత్‌నగర్‌లో..

జీఎస్టీ ధరలు తగ్గించినందుకు బీజేపీ హయత్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీను, సీనియర్ నాయకులు బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, సంఘీ అశోక్, సత్యనారాయణ, నర్సింహ పాల్గొన్నారు.

చంపాపేట: చంపాపేట డివిజన్ భైరామల్‌గూడలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి బీజేపీ నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ కొత్త సంస్కరణలతో ప్రజలందరికి మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లింగాల దశరథ్‌గౌడ్, తిరుపతి, యోగిరాజ్, కృపాకర్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.